ఆర్మూర్ బల్దియాలో కదలని ఫైల్లు..

2


2
పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అప్పగింత

AKSHARA TODAY
అక్షర టుడే
TOWARDS... TRUTH, TRUST, TREND
www.aksharatoday.in

## ఎస్సారెస్పీ నుంచి యాసంగికి నీటి విడుదల

**అక్షరటుడే, బాల్కొండ:** శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి యాసంగి సీజన్ ను నీటివిడుదలను ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఇరిగేషన్ శాఖ ఎస్ఈ జగదీష్ సోమవారం వివరాలు వెల్లడించారు. ఎస్సారెస్పీకి అనుబంధంగా కాకతీయ, సరస్వతి, లక్ష్మి కాల్వలు ఉన్నాయి. అయితే నీటి యాజమాన్య కమిటీ నిర్ణయం మేరకు ఖరీఫ్, యాసంగికి నీటివిడుదల చేపడుతున్నారు. ఈనెల 3వ తేదీన నీటి యాజమాన్య కమిటీ కాల్వలకు నీటి విడుదల కోసం సమావేశమైంది. అనంతరం 24వ తేదీ నుంచి నీటివిడుదల చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టుకు వారాబంది పద్ధతిలో సాగునీటి విడుదల కొనసాగనుంది. ఇరిగేషన్ శాఖ అధికారులు మాట్లాడుతూ.. సాగునీటిని పొదుపుగా వాడుకోవాలని సూచిస్తున్నారు.



## ప్రజావాణికి 68 ఫిర్యాదులు



**అక్షరటుడే, ఇందూరు:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 68 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్‌తో పాటు నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ పీడీ పవన్ కుమార్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సాయన్నలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు అసౌకర్యం కలగొద్దు



**అక్షరటుడే, ఇందూరు:** ఆర్టీసీ అద్దె బస్సుల్లో ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని రీజినల్ మేనేజర్ జ్యోత్స్న తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్ఎం కార్యాలయంలో అద్దె బస్సుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అద్దెబస్సులు ఆర్టీసీ నిబంధనల ప్రకారం సమయపాలనతో పాటు నిర్వహణలోపం లేకుండా ఉండాలన్నారు. బస్సుల కండిషన్, డ్రైవర్ ప్రవర్తన, ట్రాఫిక్ నిబంధనల పాటింపు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. సేవల నాణ్యత ప్రయాణికుల భద్రత, షెడ్యూల్ నిర్వహణపై ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. ఇలాంటి సమావేశాల ద్వారా సంస్థకు, అద్దె బస్సుల యజమానులకు మధ్య సమన్వయం మరింత బలపడుతుందని ఆర్ఎం పేర్కొన్నారు. అనంతరం అద్దె బస్సుల యజమానులు తమ సమస్యలను ఆర్ఎం దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ మధుసూదన్, పీవో పద్మజ, ఏవో పరమాత్మ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ భవనం వివాదం.. నిలిచిన ప్రమాణ స్వీకారం



**అక్షరటుడే, కామారెడ్డి:** ఓ పంచాయతీ భవనం ఇరుగ్రామాల పాలకవర్గాల ప్రమాణస్వీకారం నిలిచిపోయేలా చేసింది. పంచాయతీ భవనం మాది అంటే మాది అనే వివాదం తారాస్థాయికి చేరడంతో ఆ గ్రామాల్లో పోలీసు బలగాలను మోహరించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ ఘటన మాచారెడ్డి మండలం సోమార్ పేట, సోమార్ పేట తండాలో చోటుచేసుకుంది. మాచారెడ్డి మండలం సోమార్ పేట జీపీ పరిధిలో సోమార్ పేట తండా, రోడ్ బండ తండా ఉండేవి. రెండేళ్ల క్రితం సోమార్ పేట తండా ప్రత్యేక పంచాయతీగా ఏర్పడింది. ప్రస్తుతం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో రెండు గ్రామ పంచాయతీలకు సర్పంచులు ఎన్నికయ్యారు. కాగా.. పంచాయతీ భవనం మాదంటే మాదని ఇరు గ్రామాల పాలకవర్గాల మధ్య వివాదం ఏర్పడింది. దీంతో ప్రమాణస్వీకారం నిలిచిపోయింది.



# కామారెడ్డికి ఓఆర్ఆర్ వచ్చేనా..!

**కామారెడ్డి పట్టణం రోజు రోజుకు అభివృద్ధి చెందుతోంది. జిల్లా కేంద్రంగా మారిన నాటి నుంచి పట్టణంలో నివాసాలు పెరిగాయి. వాహనాల రాకపోకలు సైతం అధికం అయ్యాయి. దీంతో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో పట్టణం చుట్టూ రింగ్ రోడ్డు వేయాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో రింగు రోడ్డు కోసం అనేక మార్లు చర్చ జరిగినా అది కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కేంద్ర ప్రభుత్వానికి రింగ్ రోడ్డు కోసం ప్రతిపాదన పెట్టారు.**

**–అక్షరటుడే, కామారెడ్డి**

- ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఔటర్ రింగ్ రోడ్డుకు ప్రతిపాదనలు
- కేంద్రానికి నివేదించిన ఎమ్మెల్యే కేవీఆర్
- ప్రతిపాదనకు మోక్షం లభించేనా?

కామారెడ్డి మున్సిపాలిటీగా ఉన్న సమయంలో పట్టణంలో అంతగా ట్రాఫిక్ సమస్య ఉండేది కాదు. 2016 సంవత్సరంలో జిల్లా కేంద్రంగా మారిన తర్వాత రాకపోకలు అమాంతం పెరిగాయి. పెరుగుతున్న రద్దీకి తగినట్టుగా వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారన్న ఆరోపణలున్నాయి. ముఖ్యంగా ట్రాఫిక్ కంట్రోల్ సవాల్‌గా మారింది. ఈ క్రమంలో రహదారి వెడల్పు, జంక్షన్ల ఏర్పాటు లాంటి అనేక ప్రతిపాదనలు చేసినా అవేవి కార్యరూపం దాల్చలేకపోయాయి.

### ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు..

కామారెడ్డి పట్టణం నాలుగు జిల్లాలకు కూడలిగా ఉంది. ఇక్కడ వ్యాపార సామ్రాజ్యం రోజురోజుకు విస్తరిస్తోంది. పట్టణం నుంచే రైల్వే మార్గం కూడా ఉండటంతో ఇక్కడ వ్యాపారం పెరుగుతూ వస్తోంది. ఇతర రాష్ట్రాల నుంచి రాకపోకలు, ఎగుమతులు, దిగుమతులు పెరిగాయి. ఈ క్రమంలో ట్రాఫిక్ సమస్య తీవ్రం అవుతూ వస్తోంది. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే భారీ వాహనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ తరుణంలో కామారెడ్డిలో ట్రాఫిక్ సమస్య తగ్గించడానికి ఎమ్మెల్యే కేవీఆర్ దృష్టి సారించినట్టుగా తెలుస్తోంది. కామారెడ్డి చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణం చేపడితే ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టవచ్చని భావించినట్టుగా సమాచారం.

### కేంద్ర మంత్రికి నివేదిక

కామారెడ్డి చుట్టూ దాదాపు 54 కిలోమీటర్లు రింగ్ రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రింగు రోడ్డుకు కావాల్సిన నిధులు, ఇతరత్రా వివరాలను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే ఇటీవల మంత్రిని కలిసినప్పుడు పూర్తి వివరాలు సమర్పించినట్లుగా సమాచారం.

### ఇతర రోడ్ల కోసం..

పట్టణానికి రింగు రోడ్డుతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు రహదారుల విస్తరణ కోసం కూడా నిధులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని ఎమ్మెల్యే కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగాపూర్ స్టేజి నుంచి మెడికల్ కళాశాల మీదుగా జాతీయ రహదారి వరకు నాలుగు లేన్ల రోడ్డు విస్తరణ కొరకు రూ. 40 కోట్లు, భిక్కనూర్ నుంచి తిప్పాపూర్, తలమడ్ల మీదుగా రాజంపేట వరకు డబుల్ రోడ్డుకు రూ.18 కోట్లు కావాలని విన్నవించారు. పట్టణంలోని పాత బస్టాండ్ నుంచి జాతీయ రహదారి వరకు రోడ్డు విస్తరణ కోసం రూ.8 కోట్లు, పాల్వంచ మర్రి నుంచి మందాపూర్ మీదుగా భిక్కనూర్ వరకు డబుల్ రోడ్డుకు రూ.24 కోట్లు విడుదల చేయాలని కేంద్రమంత్రిని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం తెలిపితే కామారెడ్డికి భారీగా నిధులు వచ్చే అవకాశం ఉంది. అయితే ఔటర్ రింగ్ రోడ్డుకు కేంద్రం నిధులు విడుదల చేస్తుందా.. లేదా అనేది చూడాలి.

## విపత్తులపై మాక్‌డ్రిల్..



**అక్షరటుడే, ఇందూరు :** వరదలు, విపత్తులు సంభవించిన సమయాల్లో చేపట్టాల్సిన తక్షణ చర్యలపై మాక్‌డ్రిల్ నిర్వహించారు. జిల్లాలోని రఘునాథ చెరువు, జీజీహెచ్, బోధన్ మండలం హంగర్గ శివారులో సోమవారం ఎన్‌డీఆర్ఎఫ్, ఎన్‌సీసీ ఆపదమిత్ర వలంటీర్లు, వైద్యులు మాక్‌డ్రిల్ నిర్వహించారు. విపత్తుల సమయాల్లో ప్రజల ప్రాణ,ఆస్తి నష్టం నివారించేలా మాక్‌డ్రిల్ ద్వారా సహాయక చర్యలు చేపట్టారు. అన్ని శాఖల పరస్పర సమన్వయంతో ఆచరణాత్మక రూపంలో చేసి చూపించారు. డ్రోన్లు, వాటర్ బోట్లు, అంబులెన్స్, అగ్నిమాపక శకటాలు, ఇతర అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మాక్ డ్రిల్ చేపట్టారు. కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

## టైప్ రైటింగ్ హయ్యర్ పరీక్షలో 3వ ర్యాంక్




**అక్షరటుడే, ఆర్మూర్:** పట్టణానికి చెందిన పవార్ కృప నక్షత్ర ఇటీవల జరిగిన టైప్ రైటింగ్ ఇంగ్లిష్ హయ్యర్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంక్ సాధించింది. ఆర్మూర్‌లోని సంత్ జ్ఞానేశ్వర్ టైప్ రైటింగ్ ఇనిస్టిట్యూట్‌లో ఆమె శిక్షణ తీసుకుంది. ఈ సందర్భంగా సంత్ జ్ఞానేశ్వర్ టైప్ రైటింగ్ ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపల్ దొండి రవివర్మ మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిలో తమ విద్యార్థి మూడో ర్యాంక్ సాధించిందన్నారు. ఈ మేరకు హైదరాబాద్ నారాయణ గూడలో జరిగిన తెలంగాణ టైప్ రైటింగ్, షార్ట్ హ్యాండ్ అండ్ కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ రావు జ్ఞాపికలు అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టైప్ రైటింగ్ అండ్ కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ అసోసియేషన్ రాష్ట్రబాధ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువుల కొరత రాకుండా చూడాలి: కలెక్టర్



**అక్షరటుడే, బోధన్:** జిల్లాలో యాసంగి సీజన్‌కు ఎరువుల కొరత రాకుండా చూడాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బోధన్ మండలం మావందికుర్దు గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఉన్న ఎరువుల గోడౌన్‌ను కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిడ్డంగిలో నిలువ ఉన్న ఎరువుల స్టాక్‌ను కలెక్టర్ పరిశీలించారు. స్టాక్ బోర్డుపై ప్రదర్శించిన వివరాలకు అనుగుణంగా నిల్వలు ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. యాసంగి సీజన్‌లో ఎంత మొత్తంలో యూరియా అవసరం పడుతుందని సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. స్టాక్ కొంత మిగిలి ఉండగానే, ఇండెంట్ పెట్టి కొత్త స్టాక్ తెప్పించుకోవాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ప్రైవేట్ డీలర్లు కూడా నిబంధనలను పాటిస్తూ, ఎరువుల విక్రయాలు జరిపేలా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. యాసంగి సీజన్‌కు సంబంధించి ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా ఎరువుల పంపిణీ జరగాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.






## గణిత నైపుణ్యాన్ని పెంపొందించడానికి అకడమిక్ మహోత్సవం

**అక్షరటుడే, ఇందూరు :** విద్యార్థుల్లో గణిత నైపుణ్యాన్ని పెంపొందించడానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాకతీయ విద్యాసంస్థల డైరెక్టర్ రజనీకాంత్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీరామ గార్డెన్‌లో సోమవారం 'అకడమిక్ మహోత్సవం' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాకతీయ విద్యాసంస్థలు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగుతున్నాయన్నారు. విద్యా ప్రమాణాలకు అనుగుణంగా ఐఐటీ, నీట్ పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే క్రీడల్లో జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ.. ప్రతి ఏడాది నిర్వహించే క్రీడోత్సవాలతో పాటు అత్యున్నత విద్యా ప్రమాణాలు కలిగిన సిలబస్ ఆధారణంగా విద్యార్థుల ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థుల్లోని సామర్థ్యాన్ని పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు డైరెక్టర్ రజనీకాంత్ పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు రామోజీరావు, రాజా, ఆయా శాఖల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కాల్పోల్ పంచాయతీ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు

మోపాల్ మండలం కాల్పోల్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్
శ్రీ మెగావత్ రవి గారు, ఉపసర్పంచ్ శ్రీ బండారి సురేష్ గారు, వార్డు సభ్యులు
శ్రీ వుండాది నరేష్ గారు, శ్రీ బస్సి అన్సిబాయి గారు, శ్రీ మంజ జీవన్ సింగ్
గారు, శ్రీ బానోత్ సుజాత గారు, శ్రీ బండా సురేష్ గారు, శ్రీ గుగులోత్ లలిత
గారికి హార్థిక శుభాకాంక్షలు

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అందజేత



**అక్షరటుడే, ఆర్మూర్:** పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను తిరిగి పోలీసులు రికవరీ చేశారు. ఈ మేరకు ఆర్మూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ గౌడ్ బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో బాధితులు రాసరి రాధ, సయ్యద్ సమీర్, రాపత్రి రమేష్‌లు పాల్గొన్నారు.

## నాగారంలో జేసీబీ సీజ్..

**అక్షరటుడే, నిజామాబాద్ సిటీ:** నగర శివారులో యథేచ్ఛగా మొరం అక్రమ తవ్వకాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం మొరం తవ్వుతున్న జేసీబీని పోలీసులు సీజ్ చేశారు. ఐదో టౌన్ పరిధిలోని నాగారంలో గల ఓం గుట్ట వద్ద మొరం అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయనే ఫిర్యాదు మేరకు పోలీసులు దాడులు జరిపారు. ఈ సందర్భంగా మొరం తవ్వుతున్న జేసీబీని స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రాంతంలో మొరం తవ్వకాలు చేసిన వారికోసం గాలిస్తున్నట్లు ఐదో టౌన్ ఇన్‌ఛార్జి ఎస్సై లక్ష్మణ్ తెలిపారు. జేసీబీ డ్రైవర్ పరారీలో ఉన్నాడని.. అతడి కోసం గాలిస్తున్నట్లు పేర్కొన్నారు.

## 24న సావిత్రిబాయి పూలే విగ్రహ ఆవిష్కరణ




**అక్షరటుడే, ఇందూరు:** సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఈనెల 24న ఆవిష్కరిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. నగరంలోని హనుమాన్ జంక్షన్‌లో ఉన్న మహనీయుల పార్క్‌లో విగ్రహావిష్కరణ ఉంటుందన్నారు. కార్యక్రమానికి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ హాజరవుతారన్నారు. పార్టీలకతీతంగా ఎంపీ ధర్మపురి అర్వింద్, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఆకుల లలిత, ఇతర అన్ని పార్టీల నాయకులను ఆహ్వానించామన్నారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, గంగా కిషన్, దేవేందర్, శంకర్, రవీందర్, శ్రీలత, అజయ్, నారాయణరెడ్డి, సాయి, చంద్రకాంత్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో రైతు మృతి...

**అక్షరటుడే, ఆర్మూర్:** వ్యవసాయ క్షేత్రంలో విద్యుత్ ఘాతంతో ఆలూరు మండలం గుత్పకు చెందిన బాషెట్టి భూమేశ్వర్(54) మృతి చెందాడు. ఆర్మూరు మండలం గగ్గుపల్లిలోని తన పొలంలో బోరు మోటారు స్టార్ట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలింది. వెంటనే నిజామాబాద్ లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు.

# ఆర్మూర్ బల్దియాలో కదలని ఫైళ్లు..




- కొత్త మున్సిపల్ కమిషనర్‌కు అందని డిజిటల్ కీ..
- 20 రోజులుగా ఎక్కడి ఫైళ్లు అక్కడే..
- కార్యాలయం చుట్టూ దరఖాస్తుదారుల ప్రదక్షిణలు..

**ఆర్మూర్ మున్సిపాలిటీలో ఫైళ్లు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. మున్సిపాలిటీకి గుండెకాయ లాంటి టౌన్ ప్లానింగ్ విభాగంలో ఇంటి అనుమతులు, ట్రేడ్ లైసెన్సులు, రెవెన్యూ పరమైన సమస్యలపై దరఖాస్తులు పెండింగ్‌లో ఉండిపోయాయి. దీంతో దరఖాస్తుదారులు ఆగ్రహానికి గురవుతున్నారు. అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేస్తున్నారు.**

**– అక్షరటుడే ఆర్మూర్**

మున్సిపాలిటీలో ఏ ఫైల్ కార్యరూపం దాల్చాలన్నా మున్సిపల్ కమిషనర్ సంతకం ప్రధానం. ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్‌గా శ్రావణి ఈనెల 15న బాధ్యతలు స్వీకరించారు. ఏడు రోజులు గడుస్తున్నప్పటికీ ఇంకా నూతన కమిషనర్‌కు డిజిటల్ కీ (పెన్ డ్రైవ్) రాలేదు. దీంతో దరఖాస్తు ఫారాలు కుప్పలు కుప్పలుగా వివిధ సెక్షన్లలో మూలుగుతున్నాయి. ముఖ్యంగా ఇంటి పర్మిషన్లు, ఇంటి నంబర్లు, జనన, మరణాల దరఖాస్తులు రాగా ఆయా శాఖల అధికారులు వాటిని పరిశీలించి నోట్ ఫైల్ సిద్ధం చేశారు.

### డిజిటల్ కీ లేకపోవడంతో..

మున్సిపల్ కమిషనర్ డిజిటల్‌కీ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటికీ ఇంకా ఆమెకు మంజూరు కాలేదు. దీంతో దరఖాస్తుల పరిశీలన, సంతకాల ప్రక్రియ నిలిచిపోయింది. గత కమిషనర్ రాజు ఓ ఇంటి అనుమతి విషయంలో రూ.20 వేల లంచం తీసుకుంటూ నవంబర్ 28న ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ విషయం తెలిసిందే. ఆ తర్వాత ఈనెల 2న నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ రవి బాబుకు ఆర్మూర్ మున్సిపాలిటీ ఇన్‌ఛార్జ్ కమిషనర్‌గా నియమించారు. ఆ తర్వాత రవిబాబు డిజిటల్ కీ కోసం దరఖాస్తు చేసుకోగా ఉన్నతాధికారులు డిజిటల్ కీ ఇచ్చారు.

### కొత్త కమిషనర్ బాధ్యతల స్వీకరణ..

మున్సిపల్ కమిషనర్‌గా రవిబాబు బాధ్యతలు తీసుకున్న కొన్ని రోజులుగా కొత్త కమిషనర్‌గా పూజారి శ్రావణిని మున్సిపల్ శాఖ న్నతాధికారులు నియమించారు. దీంతో ఆమె బాధ్యతలు తీసుకున్నారు. మున్సిపల్‌లో 20 రోజులుగా డిజిటల్ కీ లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఫైళ్లన్నీ టేబుళ్లకే పరిమితం అవుతున్నాయి. దీంతో దరఖాస్తుదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

### ప్రాసెస్‌లో ఉంది..

డిజిటల్‌కీ కోసం ఉన్నతాధికారులకు దరఖాస్తు చేసుకున్నాను. ఈ ప్రక్రియ ప్రాసెస్‌లో ఉంది. ఇంకా టైం పట్టేట్టుగా ఉంది. అప్పటివరకు సాంకేతికంగా దరఖాస్తులను ధ్రువీకరణ చేయలేము.


– శ్రావణి, మున్సిపల్ కమిషనర్



## నట్టల నివారణ మందుల పంపిణీ

**అక్షరటుడే, మెండోరా:** మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మెండోరాలో 1,734 మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గంగాధరయ్య తనిఖీ చేశారు. మందుల పంపిణీని మెండోరా సర్పంచ్ బుట్టడి ప్రమోద్, ఉపసర్పంచ్ మిట్టపల్లి రాజేశ్వర్ చేతుల మీదుగా నిర్వహించారు. కార్యక్రమంలో జీవాల పెంపకదారులు బర్గడి మల్లేష్, దేవేందర్, పోతన్నగారి గొల్ల గంగయ్య, పోతన్నగారి గణేష్, మహేందర్, వేల్పుల రాజేష్, వేల్పుల ఆదిత్య, ఎస్‌కే అబ్దుల్ పాల్గొన్నారు. పశువైద్యాధికారి గౌతమ్ రాజు, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ ప్రవీణ్, ఆఫీస్ సబార్డినేట్ మల్లేష్ హాజరయ్యారు.

## మున్నూరుకాపు సంఘం కార్యవర్గం



**అక్షరటుడే, ఇందూరు:** నగరంలోని విజయ్ కిసాన్ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖిల్లా రోడ్‌లో సోమవారం సమావేశం నిర్వహించారు. సంఘ అధ్యక్షుడిగా కొరడి కిరణ్ బాధ్యతలు చేపట్టారు. సంఘ నాయకులు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ.. సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అందరి భాగస్వామ్యంతో ముందుకెళ్తానని చెప్పారు. అలాగే పూర్వ అధ్యక్షులు సుంకేటి ప్రవీణ్ మాట్లాడుతూ.. సంఘ అభివృద్ధిలో తనకు సహకరించిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## హిందువులపై జరుగుతున్న దాడికి నిరసనగా రేపు ర్యాలీ

**అక్షరటుడే, ఎల్లారెడ్డి:** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా మంగళవారం ఎల్లారెడ్డిలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ మేరకు వారు సోమవారం ప్రకటన విడుదల చేశారు. ఎల్లారెడ్డి పట్టణంలో ఉదయం బంగ్లాదేశ్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం పోచమ్మ గుడి నుంచి ప్రారంభమయ్యే ఈ ర్యాలీలో ప్రతి హిందువు పాల్గొనాలని కోరారు.

## ట్రాఫిక్ పోలీసులపై దాడి.. కేసు నమోదు


**అక్షరటుడే, నిజామాబాద్ సిటీ :** నగరంలోని రైల్వే కమాన్ వద్ద ఓ తాగుబోతు వీరంగం సృష్టించాడు. ట్రాఫిక్ పోలీసులపై దాడి చేశాడు. మూడో టౌన్ ఎస్సై నారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రైల్వేకమాన్ వద్ద ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆర్మూర్ నుంచి నిజామాబాద్‌కు నగరంలోని న్యాల్‌కల్ రోడ్‌కు చెందిన కాంట్రాక్టర్ పిట్ల సాయిలు కారులో వస్తుండగా పోలీసులు ఆపి డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేశారు. ఈ క్రమంలో సాయిలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అనంతరం ట్రాఫిక్ సీఐ, ఎస్సైలపై దాడికి పాల్పడ్డాడు. మద్యం అతిగా తాగినట్లు గుర్తించి ట్రాఫిక్ పోలీసులు అతడిపై కేసు నమోదు చేశారు. ఆర్ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

## రెంజల్‌లో దారుణం.. భార్యను హత్య చేసిన భర్త

**అక్షరటుడే, బోధన్ :** రెంజల్ మండలంలో దారుణం చోటు చేసుకుంది. భార్యను భర్త పారతో కొట్టి హత్య చేశాడు. రెంజల్ ఎస్సై చంద్రమోహన్ వివరాలు వెల్లడించారు. మండలంలోని బోర్గాం గ్రామంలో మల్లుగారి బస్వారెడ్డి, రుక్మిణి భార్యభర్తలు. అయితే కొన్నినెలలుగా వీరి మధ్య పొలం పనుల విషయంలో తగాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం సైతం గొడవ జరగగా.. ఆవేశంలో బస్వారెడ్డి రుక్మిణిపై పారతో దాడిచేశాడు. ఈ క్రమంలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం బస్వారెడ్డిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




కంఠం గ్రామ సర్పంచ్‌గా అజిగిరి సాయినాథ్, పాలకవర్గం..




న్యాల్‌కల్ సర్పంచ్‌గా చంద్రకళ గంగాప్రసాద్, పాలకవర్గం..



గాంధారి సర్పంచ్‌గా మమ్మాయి రేణుక సంజీవ్ యాదవ్, పాలకవర్గం..



సిర్పూర్ గ్రామ సర్పంచ్‌గా గౌతమి గణేష్, పాలకవర్గం..

## పంచాయతీల్లో కొలువుదీరిన పాలకవర్గాలు..

గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో పాలకవర్గాలు సోమవారం ప్రమాణస్వీకారం చేశాయి. ఈ సందర్భంగా జీపీ కార్యాలయంలో వారు బాధ్యతలు చేపట్టారు. ఈ వేడుకలకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. సర్పంచ్‌లు మాట్లాడుతూ.. గ్రామాలను అభివృద్ధి బాట పట్టిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రజలను తమను నమ్మి గెలిపించారని.. వారి నమ్మకాన్ని వమ్ము చేయమని చెప్పారు.

– అక్షరటుడే, నెట్‌వర్క్



బొల్లారంలో..




గొట్టుముక్కల గ్రామంలో..



భిక్కనూరు మండల కేంద్రంలో..




డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి)లో..




తిమ్మారెడ్డి గ్రామంలో..



పోతంగల్ మండల కేంద్రంలో..



చౌడమ్మకొండూర్‌లో..



కుద్వాన్‌పూర్‌లో..



నల్లూర్ గ్రామపంచాయతీలో..



జుక్కల్‌లో..



గడ్కోల్‌లో..



రెంజర్ల గ్రామంలో..



కమ్మర్‌పల్లి సర్పంచ్‌గా..



పెద్ద కొడప్‌గల్ ఎంపీవో కార్యాలయంలో..



ఒంటరిపల్లిలో..



## ఘనంగా మ్యాథమెటిక్స్ డే..








గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని ఉమ్మడి జిల్లాలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాల్లో ఆయన జయంతిని మ్యాథ్స్‌ఫెస్ట్ డేగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, ఎగ్జిబిట్స్, రంగోలి పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

– అక్షరటుడే, నెట్‌వర్క్